మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి | ఆదివారం | 06-07-2025 | సంపుటి : 14 | సంచిక :31 | పేజీలు :8 | వెల : 3 రూ

RangaReddy | Sunday | 06-07-2025 | Volume :14 | Issue:31 | Pages:8 | Cost 3/-

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## ఆ రెండు పార్టీలపై

# తెలంగాణ బీజేపీ కొత్త బాస్ ఫైర్



హైదరాబాద్, జులై 5: 'పార్టీ కోసం నేను చేసిన కృషికి దక్కిన గౌరవం ఇది. నాకు ఇచ్చింది పదవి కాదు.. కార్యకర్తకు దక్కిన గౌరవం. లక్షలాది మంది కార్యకర్తలకు దక్కిన గౌరవం ఇది' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. ఈరోజు (శనివారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్ రావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నలబై ఐదు లక్షల మంది కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ అని తెలిపారు. ఎంతోమంది కార్యకర్తల త్యాగం ఉందన్నారు. దేశవ్యాప్తంగా 14 కోట్ల సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు.ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నిలబెట్టుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, మహిళలను మోసం చేశాయని మండిపడ్డారు. నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి తన నిస్సహాయతను ఒప్పుకున్నారన్నారు. రైతాంగాన్ని మోసం చేస్తే వాళ్ల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. లోకల్‌బాడీ ఎన్నికల్లో ప్రజలు ఆ రెండు పార్టీలకు బుద్ధి చెబుతారని అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత రేవంత్ రెడ్డికి కనబడటం లేదని.. దీని మీద బీజేపీ చర్చకు సిద్ధమని.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దీనిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీజేపీ మీద ఆరోపణలు చేసే ముందు వారు పునరాలోచన చేసుకోవాలని హితవుపలికారు. ఖర్గే, రేవంత్ , కాంగ్రెస్ పెద్దలు తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే ఏఐసీసీ అంటే ఆల్ ఇండియా చీటింగ్ కమిటీ అంటూ కామెంట్స్ చేశారు.

నెక్స్ట్ ప్రభుత్వం బీజేపీదే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీకి ప్రజలు 90 సీట్లు ఇవ్వబోతున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్‌కు వచ్చిన సీట్లు రెండేనని ఎద్దేవా చేశారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలదంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విరుచుకుపడ్డారు.

## మహిళలను కోటీశ్వరులను

# చేయడమే లక్ష్యం



హైదరాబాద్, జులై 5: ఆర్టీసీలో 151 మండల మహిళా సంఘాల గ్రూప్‌లకు (అద్దె బస్సుల యజమానులకు) రూ.1.05 కోట్ల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క అందజేశారు. అనంతరం మహిళా రచయితలు, కవులు రాసిన మహాలక్ష్మి (మహిళా సాధికారతలో ప్రగతి చక్రాలు) పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మహిళా సమాఖ్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని.. ఇప్పటికే మహిళల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని వెల్లడించారు.అవకాశాలు ఉన్న ప్రతీ దగ్గర వ్యాపారం కోసం మహిళా సమాఖ్యలకు ఇస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరీమణులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు

2లో

# కలిసికట్టుగా ముందుకు సాగుదాం..



హైదరాబాద్, జులై 5: వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్‌తో తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు (శనివారం) ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో బాలల లైంగిక వేధింపులు, రక్షణ అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీస్, ఇతర నిర్వహకులను సీఎం అభినందించారు. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. పిల్లలు, మహిళల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ 'భరోసా' ప్రాజెక్టును తీసుకొచ్చిందని.. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయని వెల్లడించారు. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయపరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడమే ఈ కేంద్రాల లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఫోక్సో చట్టం, జువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయని... అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.

సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాఘతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ

2లో

# 72 గంటలు టైం ఇస్తున్నా..

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్



హైదరాబాద్, జులై 5: రైతులకు ఎవరు ఏం చేశారో చర్చిద్దామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి కేటీఆర్ ఛాలెంజ్ విసిరారు. ఈరోజు (శనివారం) మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 8న ఉదయం 11 గంటలకు సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. 72 గంటల సమయం ఇస్తామని.. సీఎం రేవంత్ రెడ్డి ప్రిపేర్ అయ్యి రావాలన్నారు. పేటీఎం మాదిరి.. పే సీఎంగా రేవంత్ పేరు సంపాదించారని విమర్శించారు. రైతుబంధును కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా ఎగ్గొడుతోందని మండిపడ్డారు. అన్నదాతకు సున్నం పెట్టిందే కాంగ్రెస్ ప్రభుత్వమంటూ విరుచుకుపడ్డారు. రైతు సమస్యలపై చింతమడకు, కొండారెడ్డిపల్లె అయినా సరే.. రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ అని స్పష్టం చేశారు. నిజం ఒప్పుకోని వాడిని.. నటించే వాడిని రేవంత్ రెడ్డి అంటారు అంటూ ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ఉద్యోగాల కల్పనపై అశోక్ నగర్‌లో నిరుద్యోగుల మధ్య చర్చకు రావాలని సవాల్ చేశారు. నాలుగు వేల పెన్షన్, రూ. 2,500 కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల్లో సీఎం సొంత నియోజకవర్గంలో జెడ్పీటీసీ కూడా కాంగ్రెస్ గెలవదన్నారు.

# కేటీఆర్, హరీశ్ సెకండ్ బెంచ్ లీడర్స్..

తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం హాట్ హాట్?గా కొనసాగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమంపై నిన్న చేసిన సవాల్?పై కేటీఆర్ స్పందించడం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై ఇప్పటికే మంత్రి సీతక్క సహా పలువురు స్పందించగా, తాజాగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రియాక్ట్ అయ్యారు. ఈ క్రమంలో కేసీఆర్,




2లో

# నేనున్నా ధైర్యంగా ఉండాలని భరోసా!

## క్యాన్సర్‌తో బాధపడుతున్న కార్యకర్తకు సీఎం చంద్రబాబు వీడియో కాల్.

రాజమండ్రి రూరల్ నియోజకవర్గం మోరంపూడి జంక్షన్‌కు చెందిన ఆకుల కృష్ణ చిన్ననాటి నుంచి టీడీపీ అభిమాని. టీడీపీ జెండా ఎగరవేయడం నుంచి, ప్రతి ఎన్నికలో పార్టీ అభ్యర్థులకు కార్యకర్తలుగా మద్దతు ఇవ్వడం వరకూ ఆయన పాత్ర విశేషం. అంతేకాదు, ఇయను చంద్రబాబు అంటే అమితమైన ఇష్టం, అయితే, ఇటీవల క్యాన్సర్ వ్యాధికి గురైన కృష్ణ ఆనారోగ్యంతో బాధపడుతున్నారు.. రోజురోజుకూ ఆయన ఆరోగ్యం క్షీణిస్తూ వస్తుంది. ఈ క్రమంలో తన మనసులో ఉన్న ఓ కోరికను ఆయన తన కుటుంబ సభ్యులతో పంచుకున్నాడు. తన ప్రియ నాయకుడు సీఎం చంద్రబాబుతో

2లో



## మహిళలను కోటీశ్వరులను

# చేయడమే లక్ష్యం

వెళ్తోందన్నారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను గ్రౌండ్ లెవెల్లో తెలిసేలా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈనెల 10 నుంచి 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రజలదన్నారు. కుటుంబ పెద్దలు ఆర్థికంగా ఎదిగేలా చేస్తే.. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా అభివృద్ధిలో తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## కలిసికట్టుగా ముందుకు సాగుదాం..

చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతీ దశలోనూ రక్షణ ఉండాలని సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలని.. రక్షణ కల్పించాలని తెలిపారు. 'న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీలు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలి' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## కేటీఆర్, హరీశ్ సెకండ్ బెంచ్ లీడర్స్..

రేవంత్ లాంటి ఫస్ట్ బెంచ్ నాయకుల మధ్య జరిగే చర్చల్లో కేటీఆర్, హరీశ్ రావు వంటి సెకండ్ బెంచ్ నాయకుల జోక్యం అవసరమా అని ఎద్దేవా చేశారు. ఎందుకంటే రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రమ్మని కేసీఆర్?కు సవాల్ చేస్తే, కేటీఆర్ క్లబ్?కు రా అని సమాధానం ఇస్తున్నారని గుర్తు చేశారు. ఇది వారి మధ్య ఉన్న రాజకీయ నైపుణ్యాన్ని స్పష్టంగా చూపిస్తుందన్నారు జగ్గారెడ్డి. కేసీఆర్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా, పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ జాతీయ పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ ఇద్దరి మధ్య రాజకీయ పోరు ఎప్పుడూ ఉంటుంది. కానీ వీరి మధ్యలో కేటీఆర్ ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు.

## నేనున్నా ధైర్యంగా ఉండాలని భరోసా!

ఒక్కసారైనా మాట్లాడాలని ఉందని కుటుంబసభ్యులకు తెలిపాడు. ఈ విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు శనివారం సాయంత్రం స్వయంగా తానే ఆకుల కృష్ణకు వీడియో కాల్ చేసి మాట్లాడారు. చంద్రబాబు కృష్ణను ఆత్మీయంగా పలకరించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండండి కృష్ణా.. మీరు ఒంటరివారు కాదు , మీ వెనుకా, మీ కుటుంబానికి నా పూర్తి మద్దతు ఉంది" అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో సరిగ్గా మాట్లాడలేని స్థితిలో ఉన్న కృష్ణ.. స్వయంగా చంద్రబాబు ఫోన్ చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. తనకు ఇప్పుడు ఎంతో సంతృప్తిగా ఉందని కుటుంబసభ్యులకు చెప్పి భావోద్వేగానికి గురయ్యాడు.

## బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సును జయప్రదం చెయ్యండి ..

### మాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



**ఉప్పల్, జూలై 5 ( నమస్తే హైదరాబాద్ ):** బీసీలు అందరూ ఏకమైతేనే రాజ్యాధికారం సాధ్యమని మన ఆలోచన సాధన సమితి (మాస్) తెలంగాణ రాష్ట్రా ప్రాధాన కార్యదర్శి బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మాస్ ఆధ్వర్యంలో జులై 6 ఆదివారం ఉదయం 10 గంటలకు 135 గ్రామాలు, 37 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి బీసీ నేతలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారన్నారు. బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సును రాష్ట్ర అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు నేతృత్వంలో నాగోల్ లోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఇష్ట రాజ్యాంగ ఇసుక తరలిస్తే రైతుల పక్షన పోరాటం చేస్తాం బిల్లా తిరుపతిరెడ్డి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన జనగాం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు బిల్లా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు కోసం ఇష్ట రాజ్యాంగ ఇసుక నడిపిస్తున్నారని. దొంగ సాటుగా డంపింగ్ చేస్తున్నారని తెలిపారు. దేవరుప్పుల మండలంలో మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని. అది కూడా రెండు మూడు ట్రాక్టర్ల వరకు ఇవ్వాలని అన్నారు.పక్క మండల లో కూడా దేవరుప్పుల నుండి ఇసుక పర్మిషన్ ఎమ్మార్వో ఇవ్వద్దని బిల్లా తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. వాగులో బోర్లు వేసుకున్న రైతులు బోర్లు అడుగంటి పోతున్నాయని అడుగంటి పోకుండా చూడాలని ఎమ్మార్వో ను కోరారు. ఇష్ట రాజ్యాంగం ఇసుక తరలిస్తే రైతుల పక్షాన ధర్నాలు చేయుబడతామని హెచ్చరించారు.

## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం నాడు సభ్యులు సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా గుండాల మురళి దర్ ఉపాధ్యక్షులుగాటి లక్ష్మణ్ డి గణేష్ సెక్రటరీగా డాక్టర్ రమేష్ ,జాయింట్ సెక్రటరీగా ఎం యాదగిరి కోశాధికారిగా బి సుందర్ జాయింట్ ట్రెజరీగా బుక్క శ్రీనివాస్ చాటర్ ప్రెసిడెంట్ గా డాక్టర్ కోటాచలం పాస్ట్ ప్రెసిడెంట్ గా ఎస్ రమేష్ క్లబ్ అడ్వైజర్ గా ఈ వెంకటేశ్వర్లు తోపాటు కాకి వెంకట్ రెడ్డి జలగం రామచంద్ర గౌడ్ డి పూర్ణ చంద్రశేఖర్ ఎం నాగచారి అయిత శ్రీనివాస్ ఎం పద్మారెడ్డి కే కృష్ణమాచారి తో పాటు డైరెక్టర్ గా నాగానంద్ విజయేందర్ అనిల్ సురేష్ నాగన్న లక్ష్మయ్య నరోత్తం రెడ్డి సిహెచ్ మురళి ఎన్నికయ్యారు.

## మనుషుల్లో మహానుభావుడురా వీడు..

పాము కనిపిస్తే చాలు ఆమడ దూరంలో ఉంటాం. అంతటితో ఆగం కదా.. రాళ్లతోనో కర్రలతోనో కొట్టి చంపేస్తారు. అవి కూడా మనలాగే ఒక జీవి అన్న విషయమే మరిచిపోతాం. వాటికి కూడా భూమి మీద స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని అస్సలు అనుకోం. కానీ వన్యప్రాణులు, మూగ జీవాలపై కేవలం అతికొద్ది మందికి మాత్రమే ప్రేమ ఉంటుంది. అలాంటి ఓ వ్యక్తి సరీసృపాన్ని కాపాడేందుకు ఏం చేశాడో తెలుసా..? నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట సమీపంలోని లింగోటం గ్రామ సమీపంలో ఓ పౌల్ట్రీ ఫాం ఉంది. అయితే శుక్రవారం(జూలై 04) మధ్యాహం సమయంలో పౌల్ట్రీ ఫాం ఆవరణలోని గడ్డి పొదల్లో ఏదో కదలికను యజమాని గమనించాడు. కాసేపటికీ.. అక్కడి నుంచి ఓ పాము వెళ్లడాన్ని గమనించాడు. దీంతో విషయాన్ని అచ్చంపేటలో స్నేక్ క్యాచర్‌గా పేరుగాంచిన సుమన్‌కు సమాచారం ఇచ్చారు. ఇక పౌల్ట్రీ ఫాం వద్దకు చేరుకున్న సుమన్ అక్కడ సంచరిస్తున్న పామును జెర్రిపోతుగా గుర్తించాడు. దానిని పట్టుకొని సమీప అడవిలో వదలాలని భావించాడు.అయితే పాముని పట్టుకోగానే గాయమైనట్లు గుర్తించి స్థానిక వెటర్నరీ డాక్టర్ వద్దకు తీసుకెళ్లాడు. పామును పరిశీలించిన డాక్టర్ హరీశ్.. గాయమైన చోట చికిత్స చేశాడు. ఐరన్ వైర్ గీసుకుపోవడంతో పాముకు గాయం అయినట్లు గుర్తించారు. కొంత పాము చర్మం సైతం ఊడినట్లు గుర్తించి, సరైన చికిత్స అందించారు డాక్టర్ హరీశ్. అనంతరం గాయపడిన పామును లింగోటం సమీపంలోని అడవిలో విడిచిపెట్టాడు స్నేకర్ సుమన్.

## 8 న ఘనంగా సీత్లా భవాని పండగ



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలో ఈనెల 8 న గిరిజన బంజారా సంస్కృతి సీత్లా భవాని పండగను మండల వర్కింగ్ ప్రెసిడెంట్ , సంత్ సేవాలాల్ గౌరవ అధ్యక్షులు ధరావతు జుమ్మిలాల్ నాయక్ గిరిజనులు ఘనంగా నిర్వహించాలని అన్నారు. వారు పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ గిరిజనులు పశుసంపద, రక్షణ కోసం, వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని ప్రాచీన కాలం నుంచి ఆనవాయితీ వస్తున్న సీత్లా పండుగ ఉత్సవాలు గిరిజనులు ప్రత్యేక భక్తి శ్రద్ధతో జరుపుకుంటారు. వర్షాకాలం ప్రారంభంలో పెద్ద పూసల పార్టీలో గిరిజన తండాల్లో సీత్లా పండుగ సందడి కనిపిస్తుంది అన్ని గిరిజన తెగల్లో ఈ పండుగ జరుపుకోవడం విశేషం స్థానికంగా ఈ పండుగను దాటుడు పండుగగా కూడా గిరిజనులు పిలుస్తారు. పూర్వం గిరిజనుల పెద్ద మనిషి లో కలలోకి సీత్లా మాత గిరిజ నులు ఏడుగురు దేవతల్లో చిన్నదైనా సీత్లా దేవత కనిపించి తనను పూజిస్తే పశుసంపద దక్కుతుందని చెప్పడంతో అప్పటినుండి గిరిజన తండాల్లో ఈ పండుగను జరుపుకోవడం ఆనవయితిగా వస్తుంది. ఆదివాసి గిరిజనులు లంబాడి తండాలను గుర్తించారంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించారని అన్నారు. 20, 25 సంవత్సరాల కిందట ఇందిరమ్మ ఇల్లు కట్టినారు అని అన్నారు. గత పది పదిహేను సంవత్సరాల నుండి గత పాలకులు గిరిజన తండాలను పట్టించుకోలేదు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది గిరిజన తండాలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై గిరిజన వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వనికి ఇప్పటికీ రుణపడి ఉంటామని చెప్పారు..ఆషాడ మాసంలో జరిగే బోనాల పండుగకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించినట్లుగానే లంబాడి గిరిజన తండలలో అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే సీత్లా పండగకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంత్ సేవాలాల్ మండల అధ్యక్షులు బానోతు రాములు నాయక్, ప్రధాన కార్యదర్శి బానోతు కిష్టు నాయక్, మాజీ కౌన్సిలర్ గుగులోతు భాస్కర్ నాయక్, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, రామోజీ, ఉపాధ్యక్షులు హీరు నాయక్, మోహన్ నాయక్, రాజు నాయక్, రవి నాయక్, సుధాకర్ నాయక్, రాజశేఖర్, లఘుపతి, భాస్కర్ నాయక్, సోమన్న,భూక్య కుమార్, బిచ్చు నాయక్, సైదా నాయక్ లు తదితరులు పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన బిజెపి అధ్యక్షులు రాంచందర్ రావు గారికి అభినందనలు తెలిపిన మేకల దయాసాగర్ రెడ్డి



**ఉప్పల్, జూలై 5 ( నమస్తే హైదరాబాద్ ):** తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవి చెపుడుతున్న ఎన్. రాంచందర్ రావు కు ఉప్పల్ బిజెపి నాయకులు మేకల దయాసాగర్ రెడ్డి అభినందనలు తెలిపారు. చార్మినార్ వద్ద కొలువైన భాగ్యలక్ష్మి అమ్మ వారి ఆశీర్వాదాలు తీసికొని తదనంతరం తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు రామచంద్ర రావు నివాళు లర్పించారు .అనంతరం నాంపల్లి లోని బీజేపీ పార్టీ ఆఫీసులో తెలంగాణ బీజేపీ పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మేకల దయాసాగర్ రెడ్డి మాట్లాడుతూ మునుముందు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసన్తూ, పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ, పార్టీని రాబోయే ఎన్నికలకు కార్యకర్తలను సమాయుత్తం చేస్తూ మన తెలంగాణ రాష్ట్రంలో కాషాయ పతకాన్ని రెపరెపలాడించాలని మనసారా కోరుకుంటున్నట్లు దయాసాగర్ రెడ్డి వెల్లడించారు.

## ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయడం వలన అధిక ఆదాయం పొందవచ్చు





**జిల్లా ఉద్యాన అధికారి నాగయ్య**

**నాగారం, నమస్తే హైదరాబాద్: (జులై 5)**
ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయడం వలన అధిక ఆదాయం పొందవచ్చు అని జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో పెసర సోమిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంచిగా నీటి వసతి ఉన్న రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడును. గరిష్టంగా ఒక రైతుకు 12:50 ఎకరాల వరకు డ్రిప్పు రాయితీ వర్తిస్తుందనీ నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారిని వి. ప్రమిత,నాగారం మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్,పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జె. హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ పి. అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, నాగరాజు, రైతులు కట్ట శేఖర్ రెడ్డి, గుంతకండ్ల సురేష్ రెడ్డి, ముత్యం రెడ్డి, జగదీష్ రెడ్డి, మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, చీమల వెంకన్న, సోమ్లా, మంగమ్మ, భరత్, బాలగాని సోమయ్య తోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అంతిమ సంస్కార ప్యాకేజీ కమిటీపై మీ సూచనలు సలహాలు కై సమావేశం: వాకర్స్ అసోసియేషన్



**ఘట్కేసర్ జులై 5 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ గ్రామంలో అంతిమ సంస్కరాల న్యాయమైన ప్యాకేజీ పోరాట కమిటీ గురుకుల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 6 జూలై ( ఆదివారం) ఉదయం 11 గంటలకు కొత్తగా ఏర్పాటు చేసిన లాల్ బహదూర్ క్లబ్ దగ్గర సమావేశం ఏర్పాటు చేయడమైనది, కావున ఘట్కేసర్ జేఏసీ నాయకులు, గ్రామ పెద్దలు, కుల సంఘాల నాయకులు, ఘట్కేసర్ వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, పార్టీలకు అతీతంగా ఈ విషయమై మీ యొక్క సలహాలు సూచనలు కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి వచ్చి మీ అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా ఘట్కేసర్ వాకర్ అసోసియేషన్ సభ్యులు వేడుకుంటున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి





**-నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**

**ఉప్పల్, జూలై 5 ( నమస్తే హైదరాబాద్ ):**
పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ సూచించారు. నాచారం డివిజన్లోని పారిశుద్ధ్య కార్మికులకు (వ్యక్తిగత రక్షణ పరికరాలు) కిట్లు శనివారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ వార్డు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని, నిర్లక్ష్యం వహించవద్దని జిహెచ్ఎంసి అందజేసిన గ్లౌజులు, బూట్లు, తదితర రక్షణ కిట్లను తప్పనిసరిగా ఉపయోగించాలని తెలియజేశారు. ఆరోగ్య పరిరక్షణ కోసం అందజేసిన కిట్లను దుర్వినియోగం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, రామ్ చందర్, దాసరి కర్ణ, కట్ట బుచ్చన్న గౌడ్, మల్లికార్జున్ గౌడ్, యూసుఫ్ బాయ్, సుగుణాకర్ రావు, కెప్టెన్ కృష్ణ, ఎస్ఎఫ్ఏలు యాగ స్వామి, భూలక్ష్మి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి ..

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉప్పల్ పారిశ్రామిక వాడలో బైక్ ర్యాలీ





**ఉప్పల్, జూలై 5 ( నమస్తే హైదరాబాద్ ):** జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఉప్పల్ పారిశ్రామిక ప్రాంతంలో సిఐటియు, ఏఐటియుసి యూనియన్ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, ఆటో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ తొమ్మిదిన జరిగే సార్వత్రిక సమ్మెలో పారిశ్రామిక కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా నాలుగు లేబర్ కార్డు వెంటనే రద్దు చేయాలని జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో పాల్గొని కార్మిక చట్టాలను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జే. వెంకన్న, ఊర్మిళ, గౌస్, వై. వెంకటేశ్వర్లు, భీష్మాచారి, ఆంజనేయులు, స్వామి, జంగయ్య, గంగారాం, నరసింహ రాజు, వెంకటేష్, ఎల్లయ్య, ఏఐటీయూసీ నాయకులు పరమేష్, జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి





**ఎఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, జూలై 5 ( నమస్తే హైదరాబాద్ ):** దేశ సామాజిక న్యాయం సాధనకు గొప్ప కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం హబ్సి గూడ చౌరస్తా లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రావు విగ్రహా ఆవిష్కరణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ తో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ గౌతమ్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మి నారాయణ, మాజీ కౌన్సిలర్లు యాదగిరి, కైలాష్ పతి గౌడ్ సీనియర్ నాయకులు డాక్టర్ బి వి చారి , సోమి రెడ్డి , మనోహర్, నవీన్, దినేష్, నరేంద్ర రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ వీధుల్లో గస్తీ కోసం శివంగులు%ా% నయా డ్రెస్, స్పెషల్ ట్రైనింగ్..

శాంతిభద్రతల పరంగా హైదరాబాద్ చాలా సెన్సిటివ్ ప్రాంతం. ఇక్కడ సెక్యూరిటీ బాధ్యతలు పోలీసులకు పెద్ద సవాల్. నిత్యం ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు జరుగుతుంటాయి. చిన్న ఆందోళన లేదా అల్లర్లు జరిగినా అది రాష్ట్రం మొత్తం పాకే అవకాశం ఉండడంతో ప్రతి నిమిషం అలర్ట్‌గా ఉండడం చాలా అవసరం. ఈ నేపథ్యంలో పోలీస్ వ్యవస్థ వివిధ టీమ్ లను ఏర్పాటు చేస్తున్నారు ఉన్నతాధికారులు. ఇప్పుడు హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో మహిళా పోలీసులు ప్రత్యేకంగా నిలవనున్నారు. ధర్నాలు, ర్యాలీలు జరిగే సందర్భాల్లో ఈ ఉమెన్స్ స్పెషల్ టీమ్స్ విధులు నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రచించారు. దీనికి సంబంధించి రెండు నెలల పాటు వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వీరికి సాధారణ పోలీస్ యూనిఫాం కాకుండా సరికొత్త డ్రెస్‌ను అందించారు. హైదరాబాద్ పోలీసులు ఫస్ట్ టైమ్ స్విఫ్ట్ ఉమెన్ యాక్షన్ టీమ్‌ను ప్రారంభించారు. ఈ బృందంలో 35 మంది మహిళా సిబ్బంది ఉన్నారు. వీరికి నిరాయుధ పోరాటంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ స్వాట్ బృందాన్ని ప్రధానంగా ధర్నాలు, ర్యాలీలు, ఇతర బహిరంగ సభలలో మహిళా నిరసనకారులను సమర్థవంతంగా అడ్డుకునేందుకు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగరంలో జరిగే ముఖ్యమైన కార్యక్రమాలు, పండుగల సమయాల్లో వీరిని మోహరించనున్నారు. రెండు నెలల ప్రత్యేక శిక్షణ తర్వాత స్వాట్ బృందాన్ని జూన్ 3న సీవీ సీవి ఆనంద్ అధికారికంగా ప్రారంభించారు. తాజాగా ఈ టీమ్ తమ కొత్త యూనిఫాం ధరించి.. సచివాలయం



## జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం -రాచకొండ సిపీ సుధీర్ బాబు




**ఉప్పల్, జూలై 5 ( నమస్తే హైదరాబాద్ ):** నిత్యం సమాచార సేకరణతో వృత్తిపరమైన ఒత్తిడిని ఎదుర్కొనే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. తాను గతంలో ఇచ్చిన హామీ మేరకు మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు త్వరలోనే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తానని ఆయన అన్నారు. శనివారం ఉప్పల్ ఎస్ వి ఎం గ్రాండ్ హోటల్ లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ అనంతరం టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు తగిన ఏర్పాటు చేయాల్సిందిగా మల్కాజ్గిరి జోన్ డీసీపీ పద్మజా రెడ్డిను కోరారు. వైద్య శిబిరంలో పాల్గొనదలచిన జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులతో కూడిన ప్రజాభితాను సిద్ధం చేసి తనకు సమర్పించాలని ఆయన ఆయన కోరారు. డిసిపి పద్మజా రెడ్డి మాట్లాడుతూ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు త్వరలోనే జర్నలిస్టు కుటుంబాలకు మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా హెల్త్ కమిటీ సభ్యుడు కే చంద్రమౌళి, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లా మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు వడ్డేపల్లి కిషోర్, నరోత్తం రెడ్డి, శ్రీనివాస్ రావు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నిర్వహించిన రక్షణ సైన్యం నూతన రాష్ట్రీయ నాయకుల ప్రతిష్ట కార్యక్రమం




**నమస్తే హైదరాబాద్ :** రక్షణ సైన్యం నూతన రక్షణ సైన్యం రాష్ట్రీయ నాయకుల గా నియమించబడిన కమిషనర్ దాసరి డానియల్ రాజు ప్రతిష్ట కార్యక్రమం శనివారం నాడు బాపట్ల రక్షణ సైన్యం సెంట్రల్ కోర్ నందు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ కమిషనర్ లాల్కియాంలోవ మరియు లేహలింపుయ్ దంపతులు విచ్చేసి నూతన సైన్యం రాష్ట్రీయ నాయకులుగా ప్రతిష్టించటం జరిగింది. ఈ కార్యక్రమనకు ఇండియన్ సెంట్రల్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి అనేకమంది మండల నాయకులు మరియు సేవకులు రక్షణ సైన్యం వీరులు యవనస్తులు స్త్రీలకూటం వారు పాల్గొని నూతన నాయకులు వారిని ఘనంగా సన్మానించడం జరిగినది. బాపట్ల మండల నాయకులు మేజర్ పి ఏసు పాదం పర్యవేక్షణలో స్థానిక డివిజన్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బి.ఎ బెనర్జీ మేనన్, దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, కాగిత వరప్రసాద్, గేరా మణిభూషణ్, దాసరి శ్యామ్ బాబు మరియు ఆర్య కొర్నేలు యొక్క సహకారంతో ఏర్పాటులను నిర్వహించి ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.


## రాజీవ్ యువ వికాసం' ఎప్పుడు?

ప్రభుత్వ ఉద్యోగాలు లేవు.. ఉన్నా అరకొర ఉద్యోగాల్లో అవకాశాలు రావు.. ఆఖరుకు స్వయం ఉపాధి కల్పించుకుని పొట్ట పోసుకుందామన్నా ఆ అదృష్టమూ అందిరావడం లేదు అని నిరుద్యోగ యువతీ, యువకులు నిరాశ, నిస్పృహల్లో పడిపోతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ కమ్యూనిటీలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. దీంతో ఉద్యోగావకాశాలు దక్కని నిరుద్యోగ యువతీ, యువకుల్లో పెరుగుతున్న నిరాశను తొలగించి ఆర్థిక పరిపుష్టి సాధించే దిశగా అడుగులు వేయించాలని ప్రభుత్వం భావించింది. ఆయా కమ్యూనిటీలకు చెందిన కార్పొరేషన్ల ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించి మూడు నెలల క్రితమే ఆ ప్రక్రియను పూర్తి చేసింది. దరఖాస్తుదారుల్లో ఎంత మందికి సహాయం అందించనున్నది, అర్హులకు అందించే సబ్సిడీని బ్యాంకులకు ఎప్పుడు పంపిస్తుంది, అసలు పథకాన్ని ఎప్పుడు ప్రారంభిస్తుంది అనే విషయంపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదు.

# బిజెపి అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రామచంద్ర రావు

## పెద్ద ఎత్తున పాల్గొన్న ఉప్పల్ బిజెపి నియోజకవర్గ నాయకులు





**ఉప్పల్, జూలై 5 ( నమస్తే హైదరాబాద్ ):** భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా రామచందర్ రావు పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా తార్నాక లోని వారి నివాసం నుండి ఉస్మానియా యూనివర్సిటీలోని శ్రీశ్రీశ్రీ సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తను చదివిన లా కాలేజ్, ఆర్ట్స్ కాలేజీ మైదానం గుండా భాగ్యనగరం లోని నడిబొడ్డున ఉన్న చార్మినార్ వద్ద నెలవైవున్న శ్రీశ్రీశ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. అక్కడినుండి నుంచి గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని తెలంగాణ రాష్ట్రా సాధనలో తొలి దశ, మలిదశలలో అమరులైనతెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించి పెద్ద ర్యాలీగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో తన పదవీ బాధ్యతలను చేపట్టిన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ , గోపాల్ గౌడ్,సోమశేఖర్ గౌడ్, రఘుపతి గౌడ్, సంఘీ స్వామి యాదవ్, నారాయణదాసు, తిరుపతి సత్యనారాయణ, షామీర్పేట్ చంద్రయ్య, ఆలే నరేందర్, బోడ విద్యాసాగర్, చోటే మియా, వాసు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆషాడ మాసం బోనాల పండుగ ఏర్పాట్లు పై అధికారులతో సమీక్ష సమావేశం

- డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు అధ్యక్షతన
- పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, వివిధ శాఖల అధికారులు





**ఉప్పల్, జూలై 5 ( నమస్తే హైదరాబాద్ ):** రానున్న బోనాల పండుగ, వరుసగా వచ్చే పండుగలను దృష్ట్యా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు , కార్పొరేటర్ శ్రీమతి బండారు శ్రీవాణి వెంకటరావు, వివిధ సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు. శానిటేషన్, హైడ్రా, హార్టికల్చర్, ఎలక్ట్రికల్, రాంకీ సిబ్బంది ముఖ్య అంశాలపై చర్చించారు. ముఖ్యంగా డివిజన్లో నెలకొన్న శానిటేషన్ సమస్యలపై సమగ్రంగా చర్చ జరిగింది.హార్టికల్చర్, ఎలక్ట్రికల్ విభాగాల మధ్య సమన్వయ లోపం ఉన్న విషయాన్ని గుర్తించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాన్సూన్ తరువాత కొత్తగా ఏర్పాటైన హైడ్రా టీమ్ విధి విధానాలపై చర్చ జరిగింది. బోనాల సందర్భంగా ప్రత్యేకించి ఆషాఢ మాసం నేపథ్యంలో వ్యాధుల వ్యాప్తి నివారణకు అవసరమైన జాగ్రత్తలపై డిప్యూటీ కమిషనర్ స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. ప్రతి ఒక్క ఎస్ఎఫ్ఐ జవాన్ తన విధులను క్రమబద్ధంగా నిర్వహించాలని, కట్టుబాటు లేకపోతే తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలక్ట్రికల్, హార్టికల్చర్ శాఖల మధ్య సమన్వయంతో పని జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో శానిటేషన్ డీ.ఈ. చందన, రామంతపూర్ ఎలక్ట్రికల్ ఏ.ఈ. లావణ్య, హార్టికల్చర్ ఏ.ఈ. శ్రీనివాస చారి, హైడ్రా ఇంచార్జ్ వీరేంద్ర కుమార్, రాంకీ సూపర్వైజర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ లో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి

- పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి





**ఉప్పల్, జులై 5 ( నమస్తే హైదరాబాద్ ):** హబ్సిగూడ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్ , అంబేద్కర్ సంఘం నాయకులు చింతల బాబు , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్ సి. సెల్ నాయకులు హెచ్. ఆర్.మోహన్ ,డివిజన్ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్(ధర్మా) ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ , హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న ,ధర్మారాజు , రాజు ,సాయి కిరణ్, విశాల్,ఎండీ.జవీధ సాయి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ బాబూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామం తో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని, వడ్లమూడి



**నమస్తే హైదరాబాద్ :** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో ప్రసిద్ధి చెందిన అభయ ఆంజనేయ స్వామి (నాయకుడి గుడి) దేవస్థానంలో శనివారం శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు కుటుంబ సభ్యులు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు విఠల కుమారస్వామి సారధ్యంలో దారపనేని చంద్రశేఖర్, వడ్లమూడి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకోల్లు అంకయ్య, కాకోల్లు సాయిబాబు, రమణయ్య అండ్ బ్రదర్స్, గొడుగులూరి అంకయ్య (బొట్టు) గోపీచంద్, మాలకొండ రాయుడు, అండ్ బ్రదర్స్ అండ్ సన్స్, మన్నం వెంకటస్వామి, కాకర్ల మహేశ్వర రావు,దారపనేని రాజేంద్రప్రసాద్, యరశింగు రాయుడు, మట్లె రాహుల్ యాదవ్, వడ్లమూరి వారి కుటుంబ సభ్యులు, గొడుగులూరి వారి కుటుంబ సభ్యులు, కాకర్ల వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అభయాంజనేయ స్వామి కృపకు పాత్రులైనారు.

# ఘనంగా మెడబలిమి జన్మదిన వేడుకలు....





**నమస్తే హైదరాబాద్ :** కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి అత్యంత సన్నిహితులు మాజీ కనిగిరి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు... డాక్టర్ ముక్కు కవిత గోశాల చైర్మన్ మెడబలిమి వెంకట్రావు జన్మదినం సందర్భంగా శనివారం డాక్టర్ ముక్కు కవిత గోశాలలో ..మెడబలిమి అభిమానులు ఘనంగా కేక్ కటింగ్ చేసి గజమాలతో మేడబలిమి వెంకట్రావు ను సత్కరించారు..ఈ వేడుకలు చింతలపాలెం పంచాయతీ ఐ టి డి పి కోఆర్డినేటర్ మెడబలిమి ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడబలిమి వెంకట్రావు నిబద్ధతతో నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని పార్టీ కోసం నిరంతరం వ్యక్తి వెంకటరావుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేడ బలిమి ఈశ్వరరావు, కోటపాటి వినోద్ చౌదరి పత్తిపాటి ముఖేష్ చౌదరి, ఇరిగినేని లక్ష్మణ్ చౌదరి. ఆంధ్ర మాలకొండయ్య, గంధం అభిషేక్,మేడబలిమి నవీన్,నూక తోటి జాన్, నూక తోటి బాల నారాయణ గంధ బాలు ,బోయల్లా సంతోష్ ,గుండాబత్తిని శివ , అక్కి దాసరి బాలకృష్ణ,కర్లపూడి రవి మరియు మెడబలిమి చందన,మేడబలిమి సాయి ప్రతాప్సింహారెడ్డి భూమి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలోనే 'పంచాయతీ'

**నమస్తే హైదరాబాద్ :** నార్కట్‌పల్లి, జూలై 5 మండలంలోని పోతినేనిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి పక్కా భవనం 'హామీ'గానే మిగిలిం ది. గ్రామపంచాయతీకి సొంత భవనం లేకపోవడంతో ఇటు 'పాఠశాల'ను....అటు 'పంచాయతీ'ని ప్రస్తుతం ఒకే ప్రాంగణంలోని భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఒకప్పుడు అంగనవాడీ కేంద్రం నిర్వహించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన చిన్న గదిలోనే నేటికీ గ్రామ పంచాయ తీ కార్యాలయాన్ని అసౌకర్యాల మధ్య కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీకి పాలకవర్గం లేకపోవడంతో పాఠశాలకు ఇప్పటికిప్పు డే వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. కానీ కొన్ని రోజులకైనా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగి పాలకవర్గం ఏర్పాటైతే తరుచూ సమావేశాలు, వివిధ పనులపై సర్పంచ లేదా వార్డుసభ్యులను కలవడానికి వచ్చే గ్రామస్థులు, గ్రామ సభల నిర్వహణ సమయాల్లో పాఠశాలలో తరగతుల నిర్వహణకు అసౌకర్యం ఏర్పడనుంది. గతేడాది పోతినేనిపల్లెలో తన సొంత ఖర్చు తో పాఠశాల పక్కనే ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రం ప్రారంభానికి ఎమ్మెల్యే వీరేశం వచ్చిన సమయంలో ఒకే భవనంలో ఇటు పాఠశాలను అటు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని నిర్వహించడం ద్వారా ఎదురవుతున్న ఇబ్బందులను గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పరిస్థితిని స్వయంగా చూసిన ఎమ్మెల్యే వెంటనే స్పందించారు.










**నమస్తే హైదరాబాద్ :**
జిల్లా ప్రజల జీవనోపాదుల కొరకు ప్రభుత్వం అందించే వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులకు యంత్రాలు, చెక్కుల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మరియు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు

మెప్మా శాఖ ద్వారా 4 గురు సభ్యులకు ముద్ర రుణం కింద ఎలక్ట్రికల్ ఆటోల పంపిణీ...

డిఆర్డిఏ ద్వారా బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, లక్ పతి దీది, ఉన్నతి పథకాల క్రింద 5330 మంది సభ్యులకు 53 కోట్ల 42 లక్షల రూపాయల చెక్కు పంపిణీ....

మెప్మా శాఖ ద్వారా 340 మంది ఎస్ హెచ్ జి సభ్యులకు వివిధ బ్యాంకుల ద్వారా సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా రుణం క్రింద 5 కోట్ల 20 లక్షల రూపాయల చెక్కు పంపిణీ...

డి ఎం ఎఫ్ నిధుల నుండి:–

ఎస్సీ, బీసీ, ఎస్ టి వసతి గృహాలకు, ఎస్సీ, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలకు మొత్తం 68 యూనిట్లకు 544 సీసీ కెమెరాలు పంపిణీ

1227 మంది ఎస్సీ వసతి గృహ విద్యార్థులకు, 925 మంది బీసీ వసతి గృహ విద్యార్థులకు పూరి మేకర్లు, బాండ్లీలు, ఆర్ఓ ప్లాంట్, వాటర్ హీటర్లు, టీవీలు, ఎయిర్ కూలర్లు, కూర్చొని చదువుకునే కుర్చీలు అందజేత


జిల్లాలో 2200 మంది క్లాత్ మిత్ర, శానిటేషన్ కార్మికులకు 5

# సుంకేసుల ఎస్సి పాలెం లో విద్యార్థులకు సైరైనా వసతులు కల్పించాలి పాఠశాల చైర్మన్ కోల యాకోబు













**నమస్తే హైదరాబాద్ :** .ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం సుంకేసుల గ్రామం ఎస్సి పాలెం లో మధ్యాహ్న భోజనం పాఠశాల చైర్మన్ కోల యాకోబు శనివారం తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో కలిసి సమన్వయంగా భోజనం రుచి చూసి వారితోపాటు భోజనం చేసారు. అనంతరం పాఠశాల స్థితిగతులు మరియు ఉ పాధ్యాయులతో కలిసి కొద్ది నిముషాలు చర్చించడం జరిగింది. విద్యార్థి వికాసానికి పాఠశాల పునాది వంటిది. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం 100 మందికి పైగా బాలబాలికలు ఉన్నారని ఆయన అన్నారు. పాఠశాల లో మూత్ర శాల పరిస్థితి అద్వానంగా ఉందని కొన్నింటికి డోర్లు లేకపోవడం, మంచి నీటి సరఫరా లేకపోవడం, పాఠశాల చుట్టు ప్రక్కల పరిశు భ్రంగా లేకపోవడం వంటి స్థితిలో ఉన్నాయి. విద్యార్థులకు భోజన సదుపాయాల వంట రూములు లేకపోవడం, ప్రస్తుత వర్షాకాలంలో ఆయాలు విద్యార్థులకు భోజనం ఏర్పాట్లు చేయాలంటే ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దీంతో విద్యార్థులు సరైన సమయంలో కాలకృత్యాలు తీర్చుకోలేక ఇబ్బందులు పడుతున

# పంటల బీమా ఖరీఫ్ 2025



నమస్తే హైదరాబాద్ : ఎదకూరపాడు మండలం లో ఖరీఫ్ 2025 లో ప్రత్తి సాగు చేయు రైతులు వాతావరణ ఆధారిత పంటల బీమా మరియు వరి, కంది, ఎర్ర మిరప సాగుచేయు రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంటలు బీమా చేయించుకోవాలని, వరి పంటకు ఎకరాకు 80/- రూపాయలు ప్రీమియం చెల్లించుటకు గడువు తేదీ 15/08/2025, కంది పంటకు ఎకరాకు 40/-రూపాయలు, ఎర్ర మిరప సాగు చేయ రైతులు ఎకరాకు 360/-రూపాయలు ప్రీమియం చెల్లించుటకు గడువు తేది 31/07/2025(దిగుబడి ఆధారిత పంటల భీమా) లోగా చెల్లించాలని సూచించినారు. ప్రత్తి పంట సాగు చేయు రైతులు వాతావరణ ఆధారిత పంటల బీమా కింద ఎకరాకు 1900 రూపాయలు చొప్పున ప్రీమియం 15/07/2025 లోగా చెల్లించి పంటల బీమా చేయించుకోవాలని తెలిపినారు.బ్యాంక్ రుణాలు తీసుకొన్న రైతు లకు ప్రీమియం రైతు రుణ మంజూరు (నిర్ణీతకాలం) సమయంలో బ్యాంక్ లోన్ నగదు నుండి రైతు అనుమతి తో బ్యాంక్ వారు భీమా కంపెనీ కి జమయబడును. బ్యాంక్ లో రుణాలు పొందని రైతులు పంట సాగు పత్రం గ్రామ రైతు సేవా కేంద్రం సిబ్బందినుండి పొంది దగ్గర లోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్, పోస్టు ఆఫీసు, గ్రామ సచివాలయం లో %ణూ% ద్వారా భీమా కంపెనీ కి ప్రీమియం చెల్లించాలి. తుపాన్, కరువు, అకాల వర్షాలు ప్రకృతి వ్యాపారీత్యాల వలన పంట నష్టం వలన భీమా వర్తించిన యెడల నిబంధనలు అనుసరించి వారి కి భీమా చెల్లించ బడును అని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి. కృష్ణయ్య మరియు పంటల భీమా కంపెనీ ప్రతి నిధి గోపి తెలిపారు

## స్టేడియాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కన్నా





నమస్తే హైదరాబాద్ : సత్తెనపల్లి పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డు నందు ప్రారంభోత్సవానికి సిద్ధముగా ఉన్న స్టేడియం ను పరిశీలించిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వీధి వ్యాపారులకు చేయూత

నమస్తే హైదరాబాద్ : జగిత్యాల, జూలై 5 వీధి వ్యాపారులను పొదుపు వైపు మళ్లించి వ్యాపార అభివృద్ధికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. జిల్లా పరిధిలోని ఐదు మున్సిపాలిటీల్లో కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్ (సీఐజీ)లను ఏర్పాటు చేయాలని మెప్మాకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు క్షేత్ర స్థాయిలో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 75 సంఘాలు ఏర్పాటు చేయడానికి కసరత్తు చేస్తున్నారు. ప్రతి గ్రూపులో ఐదు నుంచి పది మంది సభ్యులు ఉ ఒడేలా చర్యలు చేపట్టారు. ఇప్పటికే జిల్లాలో 16,981 మంది వీధి వ్యాపారులను గుర్తించారు. వీరితో ఏర్పాటు చేసే గ్రూపుల్లో ఎంపిక చేసిన సంఘాల్లోని సభ్యులకు ముందుగా శిక్షణ ఇవ్వనున్నారు. వారు బ్యాంకు ఖాతాలు తెరిచిన వెంటనే సంఘాల పొదుపు ప్రక్రియను పరిశీలించి బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించనున్నారు. ఆరు నెలల తర్వాత సంఘాలకు మొదటి విడతగా రూ.లక్ష, తర్వాత రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు రుణం పొందేలా ప్రణాళిక రూపొందించారు. వీధి వ్యాపారులు ప్రత్యేకంగా వ్యాపారం చేసుకోవడానికి వీలుగా పీఎం స్వనిధి పథకం కింద దుకాణాలు నిర్మించనున్నారు.

# పి ఫోర్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి






నమస్తే హైదరాబాద్ : గుంటూరు శంకరన్ హాల్ లో, స్వర్ణాంధ్ర సాధనకు కార్యాచరణ ప్రణాళికలు,బంగారు కుటుంబం - మార్గదర్శి (%ూ%4) కార్యక్రమంపై సమీక్ష సమావేశం లితాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన నాలుగో రోజు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





నమస్తే హైదరాబాద్ : కూటమి ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నాలుగవ రోజు అచ్చంపేట మండలం మిట్ట పాలెం గ్రామంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కూటమి ఎప్పటి వరకు అందించిన అభివృద్ధి, సంక్షేమము గ్రామ ప్రజలకు వివరించారు సుపరిపాలన లో తొలి అడుగు కరపత్రాలను ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు కార్యక్రమాన్ని మై టిడిపి యాప్ లో నమోదు చేశారు పెన్షన్లు, గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం తదితర పథకాల గురించి సక్రమంగా అందుతున్నాయా లేదా అని గ్రామ ప్రజలను ఆరా తీశారు రాబోయే రోజులలో చంద్రబాబు నాయకత్వంలో మరింత అభివృద్ధి రాష్ట్రంలో జరగబోతుందని చెప్పుకోవచ్చారు పెదకూరపాడు నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు తాసిల్దార్ ఎన్. సరోజ, ఎంపీడీవో కోయా శ్రీనివాసరావు, నాయకులు నందిగం ఆశీర్వాదం, గంధం కోటేశ్వరరావు, నల్ల మేకల వెంకటేశ్వర్లు, బాపిరాజు, బత్తుల శ్రీనివాసరావు, తిరువాయిపాటి ఆంజనేయులు, ఎంపీపీ భూక్య స్వర్ణమ్మ రమేష్ నాయక్ , ఇంకా వివిధ హెూదాల్లో ఉన్న గ్రామ మండల నాయకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# 4.7 లీటర్ల గోవా మద్యం సీజ్ చేయడం జరిగింది.



నమస్తే హైదరాబాద్ : .కంభం రైల్వే స్టేషన్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కంభం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ , ఎన్ఫోర్స్మెంట్ సీఐ ఒంగోలు మరియు రైల్వే సిబ్బంది. బి4.7 లీటర్ల గోవా మద్యం సీజ్ చేయడం జరిగింది.కంభం: ఈరోజు 05బి07బి2025, ప్రకాశం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ( ఎన్ఫోర్స్మెంట్), ఒంగోలు వారి ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ సీఐ గారు మరియు వారి సిబ్బంది, మార్కాపురం %ూజుూఖీ% వారి సిబ్బంది, కంభం సిఐ , మరియు వారి సిబ్బంది మరియు కంభం ఆర్పిఎఫ్ వారి సహాయంతో ఉదయం కంభం రైల్వే స్టేషన్ నందు తనిఖీలు నిర్వహించగా ఒక బ్యాగ్ యందు 4.7 లీటర్ల గోవా లిక్కర్ కలుగరడం జరిగింది. సదరు వ్యక్తి పారిపోవడం జరిగింది మరియు సదరు వ్యక్తిని తదుపరి ఇన్వెస్టిగేషన్లో కనుగొనబడటం జరుగుతుంది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా ఇతర రాష్ట్రాల మద్యం ను మరియు నాటు సారాయి, బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా ఇతర రాష్ట్రాల మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.....

# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలి: జిల్లా ఎస్పీ దామోదర్



నమస్తే హైదరాబాద్ : , ,పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి టంగుటూరు పియస్ ను ఎస్పీ దామోదర్ శనివారం ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని,గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నారని... ఇలానే కొనసాగించాలన్నారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు ఇతర వస్తువులు తనిఖీ చేసి వాటిని త్వరగా డిస్పోజల్ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి నుండి ఫిర్యాదులు స్వీకరించాలని, వారితో మర్యాదగా, గౌరవంగా నడుచుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదు పై వెంటనే త్వరితగతిన స్పందించి, ప్రాథమిక విచారణను వేగంగా నిర్వహించి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదులో ఎలాంటి జాప్యం ఉండవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు,వారి విధుల వంటి వాటిపై ఆరాతీశారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. బీట్లు తిరిగే సమయంలో హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.ఆయన వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండురంగారావు, టంగుటూరి ఎస్సై నాగమల్లేశ్వరరావు సిబ్బంది ఉన్నారు.

# ఆత్మహత్యలు..




**నమస్తే హైదరాబాద్ :**
మార్కాపురం లో ఒకరు గడ్డి మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి.
మరొకరు ఉరివేసుకొని ఆత్మహత్య ...
రెండు ఆత్మహత్యలకు కారణం కుటుంబ కలహాలే ....
కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# ఘనంగా షేక్ నాగూర్ భాష జన్మదిన వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** పామూరు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పామూరు మండల ముస్లిం మైనారిటీ కార్యదర్శి షేక్ నాగూర్ భాష 30 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భముగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసిన వైస్సార్సీపీ నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్లా విజయ భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఏంసి చైర్మన్ షేక్ చాంద్ బాషా, కో ఆప్షన్ నాయబ్ రసూల్, కనిగిరి నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ గయాజ్, గడ్డం వెంకట కృష్ణ రెడ్డి, కోట వెంకట కృష్ణ రెడ్డి, దండు నారాయణరెడ్డి, షేక్ రసూల్, షేక్ కాలేషా, దగ్గుల మాలకొండా రెడ్డి, మితికల బాలకృష్ణ, షేక్ ఖాజావలి, మంద మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంచర్ల రామయ్య దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన ఇంటూరి రాజేష్



**నమస్తే హైదరాబాద్ :** కందుకూరు రూరల్ టి. నాగ బ్రహ్మం,పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య దశదినకర్మ కార్యక్రమం శనివారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణంలో జరగగా హాజరై రామయ్య చిత్రపటానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ నివాళ్ళును అర్పించారు.

# ఏకేయూ విసిని మర్యాద పూర్వకంగా కలిసిన సంజయ్ కుమార్...

## - ఏ.కే.యూ పరిధిలో ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలపై పర్యవేక్షణ చేసిన వైనం

**నమస్తే హైదరాబాద్ :** నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు ఎన్.ఎస్.ఎస్ (జాతీయ సేవా పథకం)యూనిట్ల పనితీరును స్వయంగా పర్యవేక్షణ చేసేందుకు ఒంగోలు వచ్చిన ఎన్.ఎస్.ఎస్ రీజినల్ డైరెక్టరేట్ ప్రతినిధి ఎన్.సంజయ్ కుమార్ శనివారం ఏ.కే.యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తిని మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల పనితీరు, నిధుల కేటాయింపు, దత్తత తీసుకున్న గ్రామాలలో విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చేపడుతున్న కార్యక్రమాల గురించి మాట్లాడారు. ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం నూతనంగా ఏర్పడిన యూనివర్సిటీ అయినప్పటికీ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల పనితీరు ఆశాజానకంగా ఉందని పేర్కొన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు ప్రస్తుతం ఉన్న యూనిట్లకు ఆధనంగా మరో 75యూనిట్లను మంజూరు చేస్తున్నట్లు ఆయన విసి ప్రొఫెసర్ మూర్తికి తెలియ జేశారు. అనంతరం సంజయ్ కుమార్ ను విసి ప్రొఫెసర్ మూర్తి శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు సంజయ్ కుమార్ ఆంధ్ర కేసరి యూనివర్సిటీ లో ఉన్న స్థానిక ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ కార్యాలయాన్ని సందర్శించి స్థానిక కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తో మాట్లాడారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల పనితీరు, విద్యార్థులు చేపడుతున్న కార్యక్రమాలు, ప్రత్యేక క్యాంపులు, నిధుల వినియోగం తదితర అంశాల గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు.



ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో ఏర్పాటు చేసిన ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు పని చేస్తున్న తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన సంజయ్ కుమార్ ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ ను హృదయ పూర్వకంగా అభినందించారు.

# 2.8 లక్షల విలువగల 11 కేజీ ల గణజాయి సీజ్, ఇద్దరు నింధితుల అరెస్ట్

**కోదాడ రూరల్ పోలీసులు**

**జిల్లా సీసీస్, కోదాడ రూరల్ పోలీసు సంయుక్తంగా రైడ్**

**గంజాయి సరఫరా, అమ్మకం, వినియోగం చట్టరీత్యా నేరము**

**సమాచార వనరులు ఏర్పాటు చేసుకున సమర్ధవంతంగా పని చేస్తున్నాం**



**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు గంజాయి ని రూపుమాపడం కోసం కృషి చేస్తున్నాం.
కె. నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.
నింధితులను అరెస్ట్ చేసిన తేదీ మరియు స్థలము
తేదీ: 04-07-2025, మధ్యాహ్నం 01-00 గంటలకు, దొరకుంట గ్రామ శివారులో ఇండస్ట్రియల్ ఏరియా లో ఐచర్ ట్రక్ షోరూమ్ వెనుకాల గల ఖాళి స్థలము లో గల పొదల వద్ద.
నిందితుల వివరములు:1) అడప రాకేష్ వయస్సు 20 సం.లు, వృత్తి: డ్రైవర్, నివాసం దోరకుంట గ్రామము, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా. ఇతనిపై 2023 సం.లో కోదాడ రూరల్ పీస్ నంధు గంజాయి కేసు నమోదైనది. 2).వనపర్తి సాయి సాయికుమార్ వయస్సు 21 సం.లు, వృత్తి: విద్యార్థి(ఇంటర్ పూర్తి అయినది), నివాసం: శ్రీరంగాపురం, కోదాడ టౌన్ సూర్యాపేట జిల్లా. (గతంలో కేసులు నిర్ధారణ కాలేదు)
స్వాధీనము 2.8 లక్షల విలువగల 10 కేజీల గణజాయి, 2 సెల్ ఫోన్స్
సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు.
మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి మన సమాజం నుండి డ్రగ్స్ ను డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి, దీనికోసం జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుంది అన్నారు. గంజాయి రవాణా వినియోగము అమ్మకం లాంటి కేసుల్లో ఉన్న వారి అందరికీ కౌన్సిలింగ్ లు ఇస్తున్నాము. యువత దీని నుండి అప్రమత్తంగా ఉండాలి ఎవరైనా అలవాటు చేయాలని ప్రయత్నిస్తే అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందజేయాలి అని ఎస్పి కోరారు. గంజాయి సరఫరా, వినియోగం, రవాణా కు పాల్పడుతున్న వారి సమాచారం పోలీసు వారికి ఇవ్వాలి, ఇలాంటి వారిపై ఎన్డీపిఎస్ చట్టమ ప్రకారం కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి నిరంతర నిఘా ఉంచుతామ అని తెలిపినారు.
కేసు వివరాలు
మొదటి నిందితుడైన అడప రాకేష్ ఇంటర్మీడియట్ చదివే సమయంలోనే తన స్నేహితుల ద్వారా గంజాయి సేవించడం అలవాటు చేసుకున్నాడు. ఇంటర్ అనంతరం వారి ఆర్థిక పరిస్థితులు బాగోలేక చదువు మానివేసి ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. 2023 వ సంవత్సరంలో కోదాడ రూరల్ పోలీస్ వారు ఇతని వద్ద గంజాయి పట్టుబడి చేసి కేసు నమోదు చేసి జైలుకు పంపించగా జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత కొద్ది రోజులు గంజాయి సేవించడం మానివేసినాడు. గత 10 రోజుల క్రితం కోదాడ రూరల్ పీస్ గంజాయి కేసులో వాయిదాకు హాజరుకావడానికి సూర్యాపేట కోర్టుకు వెళ్లగా అక్కడ కోర్టు వాయిదా గురించి ఒడిస్సా రాష్ట్రం నుండి వచ్చిన ఒక వ్యక్తి పరిచయమైనాడు. అతను కూడా గంజాయి కేసు వాయిదా గురించి వచ్చినాడని తెలుసుకున్న తర్వాత ఆడప రాజేష్ తనకు గంజాయి తాగటానికి, అమ్మటానికి కావాలని ఆతనిని అడగగా అతను జూన్-29 ఆదివారం రోజు ఒడిస్సా రాష్ట్రంలో కలిమెళ్ళలో శివ మందిర్ గుడి వద్దకు రమ్మని చెప్పినాడు. అతను చెప్పినట్లుగా తేదీ. 28-06-2025 రోజు రాజేష్ ఒడిస్సా రాష్ట్రం లో అతను చెప్పిన అడ్రస్ కలిమెల శివ మందీర్ గుడి వద్దకు వెళ్ళి తేదీ. 29-06-2025 రోజు ఉదయం అతనిని కలిసి అతని వద్ద నుండి సుమారు 11 కేజి ల గంజాయి (6 ప్యాకెట్లు) ను రూ. 11000/- రూపాయలకు కొనుగోలు చేసుకొని అక్కడినుండి ఎవరికి దొరకాకుండా వచ్చేందుకు లారీలలో మరియు బస్ లో తన మార్చుకుంటూ తేదీ. 30-06-2025 రోజు దొరకుంట గ్రామానికి వచ్చి గంజాయి తన ఇంట్లో పెడితే తన అమ్మ తిడుతుందని మరియు పోలీసు వారు పట్టుకుంటారు అని అట్టి గంజాయిని దొరకుంట గ్రామ శివారులో గల ఇండస్ట్రియల్ ఏరియా కి వెళ్ళు దారిలో ఐచర్ ట్రాక్టర్ షోరూం వెనుక ఖాళీ స్థలంలో చెట్ల పొదల మధ్య దాచిపెట్టి లో వద్ద తరచూ గంజాయి కొనుగోలు చేసే రెండవ నిందితుడైన వనపర్తి సాయి కుమార్ కు తేదీ. 02-07-2025 రోజు ఫోన్ చేసి గంజా తీసుకొని వచ్చిన విషయం చెప్పగా తేదీ. 04-07-2025 రోజు మధ్యాహ్నం సమయములో రెండవ నిందితుడైన వనపర్తి సాయి కుమార్ మొదటి నిందితుడి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేయడానికి రాగా వారిద్దరూ కలిసి గంజాయి దాచిన చోటుకు వెళ్ళి ఆడప రాకేష్ అట్టి గంజాయిలోనుండి సుమారు (01) కేజీ గంజాయిని వనపర్తి సాయి కుమార్ కు ఇవ్వగా అదే సమయంలో పోలీసు వారు వారిద్దరినీ పట్టుబడి చేసి మొదటి నిందితుడైన ఆడప రాకేష్ వద్ద నుండి (05) ప్యాకెట్ల గంజాయి మొత్తం బరువు (09) కేజీల (900) గ్రాములు, ఒక సెల్ ఫోన్ మరియు రెండవ నిందితుడైన వనపర్తి సాయి కుమార్ వద్ద నుండి (925) గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్ ను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చెయ్యడం జరిగింది. ఇట్టి గంజాయి విలువ సుమారుగా రూ 2.80 లక్షలు వరకు ఉంటుంది. పైన తెలిపిన నేరస్తులను కోర్టు నందు హాజరు పర్చడం జరుగుతుంది. ఇట్టి స్పెషల్ టాస్క్ లో బాగా పని చేసిన సిఐ జి.రజితా రెడ్డి, సీసీస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్,కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్ రెడ్డి, సీసీస్ ఎస్ఐ హరికృష్ణ, సిసిఎస్ సిబ్బంది శ్రీనివాస్, కరుణాకర్, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, మహిళా హెూమ్ గార్డ్ మంజుల, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది జానీ, లక్ష్మయ్య లను, రూరల్ పీస్ సిబ్బంది అయిన హెడ్ కానిస్టేబుల్ లింగరాజు, కానిస్టేబుల్ ప్రవీణ్ లను ఎస్పీ గారు అభినందించి రివార్డ్స్ అందించారు.

# జులై 9 న దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలి...ఏఐటియుసి

**నమస్తే హైదరాబాద్ :** ఈ నెల 9వ తేదీన కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గం కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక గుజ్జులు ఎలమందారెడ్డి భవన్ లో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మస్తాన్ రావు మాట్లాడుతూ కార్మికుల హక్కులను, చట్టాలను హరించే లేబర్ కోడ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంటాక్ట్ ,అవుట్ సోర్సింగ్, అప్రెంటిస్ కార్మికుల ను పర్మినెంట్ చేయాలి. కనీసపు వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి ప్రభుత్వం ప్రవేట్ సంస్థల్లో అమలు చేయాలి. ఎన్పీఎస్ , సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి. ప్రభుత్వ రంగా సంస్థలో ప్రైవేటీకరణ ఆపాలి. స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేసి పిఎఫ్, ఐ ఎస్ ఐ ,గ్రాట్యూటీతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధరలు చట్టబద్ధం



చేయాలి . ఉపాధి హామీ పథకంలో 200 పనిరోజులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, వజ్రాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లాంచ్ చేసిన ఆర్కే సాగర్ 'ది 100' ట్రైలర్

ఆర్కే సాగర్ కమ్ బ్యాక్ ఫిల్మ్ 'ది 100'జూలై 11న థియేటర్స్ లోకి రానుంది. ఈ హై-ఆక్టేన్ క్రైమ్ థ్రిల్లర్‌ను రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహించారు. కెఆర్ఐఏ ఫిల్మ్ కార్ప్, ధమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రమేష్ కరుటూరి, వెంకి పుషడపు సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా టీజర్, పాటలు హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. తాజాగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు."జీవితంలో జరిగిపోయినది మనం మార్చలేము, కానీ జరగబోయేదాన్ని ఖచ్చితంగా ఆపగలం" అనే విక్రాంత్ ఐపీఎస్ వాయిస్ ఓవర్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఆయుధాన్ని ఎప్పుడూ ఉపయోగించకూడదనే రూల్ పెట్టుకుంటాడు. కానీ ఆత్మరక్షణ కోసం, అతను తాను ఆయుధంగా చూసుకోవడం ప్రారంభిస్తాడు. వ్యవస్థలోని శక్తివంతమైన వ్యక్తుల మద్దతుతో క్రూరమైన దొంగల ముఠా అతని జీవితంలో ఒక పెద్ద సవాలు ఎదురౌతుంది. అతని సొంత డిపార్ట్మెంటర్ కూడా అతనిపై ఆరోపణలు చేసి, చివరికి అతన్ని సస్పెండ్ చేస్తుంది. ఒకప్పుడు ఆయుధం తీసుకెళ్లనని శపథం చేసిన వ్యక్తి ఆయుధం తీసుకోవడం తప్ప వేరే మార్గం లేని పరిస్థితుల్లోకి వస్తాడు.పాత్ర కోసం పూర్తిగా మేకోవర్ అయిన ఆర్‌కె సాగర్.. విక్రాంత్ ఐపీఎస్‌గా ఫిట్‌గా, అద్భుతంగా కనిపించారు. తన పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. మిషా నారంగ్ తన లవ్ ఇంట్రస్ట్ గా కనిపించి కథకు రొమాంటిక్ టచ్‌ను యాడ్ చేసింది. దర్శకుడు రాఘవ్ ఓంకార్ ది 100 చిత్రాన్ని ప్రారంభం నుండి ముగింపు వరకు సస్పెన్స్, థ్రిల్స్ నిండిన ఇంటెన్స్, గ్రిప్పింగ్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించాడు. శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ ఆకట్టుకుంటుంది, హర్షవర్ధన్ రామేశ్వర్ పవర్ ఫుల్ సంగీతం యాక్షన్ ని మరింత ఎలివేట్ చేసింది. ఈ చిత్ర ఎడిటర్ అమర్ రెడ్డి కుడుముల, చిన్నా ప్రొడక్షన్ డిజైనర్. సుధీర్ వర్మ పెరిచర్ల డైలాగ్స్. ట్రైలర్ థియేటర్ విడుదలకు ముందే సినిమాపై అంచనాలను భారీగా పెంచింది.





## స్ట్రీట్ ఫుడ్‌లలో వీటి రూటు సెపరేటు..! రుచితోపాటు ఆరోగ్యం మీ సొంతం



కొంతమందికి స్ట్రీట్ ఫుడ్ మహా ఇష్టం. పానీ పూరీ, బజ్జీ, పకోడీ వంటి వివిధ రకాల వేయించిన ఆహారాలు అమ్మే దుకాణాల ముందు భోజన ప్రియులు క్యూ కడుతుంటారు. అవి ఆరోగ్యానికి మంచిది కాదని తెలిసినా.. పెద్దగా పట్టించుకోరు. బదులుగా ప్రతిరోజూ అక్కడికే వెళ్లి రకరకాలుగా స్నాక్స్ తింటుంటారు. కానీ అన్ని వీధి ఆహారాలు చెడ్డవి కాదు. కొందరు వ్యాపారులు లాభాలకు కక్కుర్తిపడి జనాల ప్రాణాలతో చలగాటం ఆడుతుంటారు. అయితే ఇలాంటి స్ట్రీట్ ఫుడ్‌లలో ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాలు కూడా ఉన్నాయి. వాటిల్లో ఒకటి మొక్కజొన్న పొత్తులు. అవును.. మనలో చాలా మందికి రోడ్డుపక్కన కాల్చిన మొక్కజొన్న పొత్తులు తిన్న అనుభవాలు ఉన్నాయి. ఇవి రుచిగా ఉండటమేకాకుండా ఆరోగ్యానికి కూడా బోలెడంత మేలు చేస్తాయి. ఈ లిస్టులో మరికొన్ని ఆహారాలు కూడా ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**భేల్ పూరి**

స్నాక్స్ గురించిన ప్రస్తావన వచ్చినప్పుడు సమోసాలు, కచోరి, బజ్జీ వంటి ఆహారాలు గుర్తుకు వస్తాయి. అయితే ఇవి శరీరానికి కాదు, నాలుకకు మాత్రమే రుచిగా ఉంటాయి. కానీ వీధిలో పోషకాలను అందించే స్నాక్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ జాబితాలో మొదటిది భేల్ పూరి. దీనికి నూనె వాడకం అవసరం లేదు. రుచికరంగా తయారు చేయవచ్చు. అలాగే ఇందులో ఉపయోగించే పదార్థాలు చాలా త్వరగా జీర్ణమవుతాయి. ఈ చిరుతిండిలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. దీనిలో జోడించిన కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. పైగా ఈ చిరుతిండిని చాలా త్వరగా తయారు చేయవచ్చు. అందుకే చాలా మంది పోషకాహార నిపుణులు కూడా భేల్ పూరి తినమని సిఫార్సు చేస్తుంటారు. కానీ దీనిని తినేటప్పుడు సాస్ జోడించకుండా ఉండాలి.

**పీనట్‌తో చాట్**

చనా చాట్. ఇది చాలా సులభంగా తయారు చేసుకునే స్నాక్. ఇందులో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇది శనగ పిండితో తయారు చేయబడినందున, ఎలాంటి సందేహం లేకుండా దీనిని తినవచ్చు. టమోటా, సుగంధ ద్రవ్యాలు, ఉల్లిపాయ, కీరదోస, పచ్చిమిర్చి వంటి పదార్థాలను దీనికి కలుపుతారు. వీటన్నింటినీ కలిపితే పోషకాల సమతుల్యత లభిస్తుంది. ఈ స్నాక్ రుచితోపాటు ఆరోగ్యం రెండింటినీ అందిస్తుంది. అయితే, తినేటప్పుడు కొంచెం నిమ్మరసం జోడించడం ఇంకా మంచిది. ఒకవేళ మీకు అసిడిటీ సమస్యలు ఉంటే, నిమ్మకాయ వేయకపోవడమే మంచిది.

**మొక్కజొన్న కంకులు**

వర్షాకాలంలో మొక్కజొన్న కంకులు విస్తృతంగా లభిస్తాయి. వీధుల్లో వీటిని కాల్చి అమ్ముతారు. దీనికి కొద్దిగా నిమ్మరసం, ఉప్పు మేళవించి తీసుకుంటే చాలా రుచిగా ఉంటాయి. మొక్కజొన్నలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. కాల్చినా లేదా ఆవిరి మీద ఉడికించినా ఏ విధంగా తీసుకున్నా మంచిదే.

**ఇడ్లీ, ఉడికించిన గుడ్డు**

నూనె పదార్థాలు కాకుండా ఇడ్లీలు, ఉడికించిన గుడ్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఏ టిఫిన్ సెంటర్‌లోనైనా ఇడ్లీలు దొరుకుతాయి. మినపప్పుతో తయారుచేసిన ఇడ్లీలు శరీరానికి ఎటువంటి సమస్యలను కలిగించవు. అంతేకాకుండా వాటిలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల అవి సులభంగా జీర్ణమవుతాయి.

## 50ఏళ్లు దాటినా జుట్టు ఊడిపోకుండా ఉండాలంటే..





ప్రస్తుత రోజుల్లో చాలా మంది అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. అలాగే, ఎక్కువ మంది చర్మ, జుట్టు సమస్యలతో కూడా ఇబ్బందిపడుతున్నారు..ముఖ్యంగా చెప్పాలంటే.. ఎక్కువ మంది చిన్న వయసులోనే జుట్టు రాలిపోవటం, నెరిసిన జుట్టు సమస్యలతో ఎక్కువగా బాధపడుతున్నారు. ఆరోగ్యవంతమైన ఆహారానికి దూరం కావటం, అధిక ఒత్తిడి జుట్టు సమస్యలకు ప్రధాన కారణం అంటున్నారు నిపుణులు. ఆరోగ్య నిపుణులు అభిప్రాయం ప్రకారం.. జుట్టు ఆరోగ్యానికి ప్రోటీన్, ఐరన్, జింక్, విటమిన్లు అవసరం. ఆహారంలో చేపలు, గుడ్లు, పాల ఉత్పత్తులు, ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, గింజలు వంటివి తప్పని సరిగా తీసుకోవాలని చెబుతున్నారు. అంతేకాదు.. జుట్టు ఊడిపోకుండా ఉండాలి అంటే.. రోజు కరివేపాకు తినడం వల్ల.. అది సాధ్యమవుతుంది అంటున్నారు నిపుణులు.కరివేపాకులో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ఇవి జుట్టును ఒత్తుగా, పొడవుగా చేస్తాయి. కరివేపాకులో ఉండే..విటమిన్ %దీ%, ఐరన్, కాల్షియం వల్ల జుట్టు రూట్లకు బలం వస్తుంది. కరివేపాకుతో పొడి చేసి రోజు అన్నంలో లేదా టిఫిన్లు తినే చట్నీలో కూడా వేసుకోవచ్చు. తరచూ ఇలా కరివేపాకును ఆహారంలో భాగంగా తీసుకోవటం వల్ల జుట్టు ఒత్తుగా మందంగా, బలంగా పెరుగుతుంది. తెల్లజుట్టు సమస్య తగ్గుతుంది, స్కాల్ప్ ఆరోగ్యంగా ఉంటుంది. అందుకే రోజూ 5-10 కరివేపాకు ఆకులను తీసుకోవడం అలవాటు చేసుకోండి.

కరివేపాకు తీసుకోవడం వల్ల జుట్టు రాలే సమస్య తగ్గిపోతుంది. కరివేపాకుతో పాటు మూడు పదార్థాలు కలిపి రాస్తే జుట్టు బాగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. కరివేపాకులో ఉండే అమినో యాసిడ్స్ జుట్టును మెరిసేలా చేస్తాయి. కరివేపాకులోని ఐరన్, కాల్షియం, ఫాస్పరస్ వంటి పోషకాలు ఉన్నాయి. ఈ పోషకాలు జుట్టును బలోపేతం చేస్తాయి.

## భారత్-బంగ్లాదేశ్ సిరీస్ వాయిదా.. ఆగస్టులో జరగాల్సిన సిరీస్ రద్దు..



క్రికెట్ అభిమానులకు బ్యాడ్ న్యూస్. ఈ ఆగస్టులో జరగాల్సిన భారత్, బంగ్లాదేశ్ మధ్య వైట్-బాల్ సిరీస్ వాయిదా పడింది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, బీసీసీఐ పరస్పర అంగీకారంతో ఈ సిరీస్‌ను ఆగస్టు 2025 నుంచి సెప్టెంబర్ 2026కి వాయిదా వేసినట్లు ప్రకటించాయి. వాస్తవానికి ఆగస్టు 17 నుంచి మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. అయితే భారత ప్రభుత్వం బీసీసీఐకి ఈ పర్యటనతో ముందుకు వెళ్లవద్దని సలహా ఇచ్చినట్లు గతంలో ఇండియా టుడే నివేదించింది. భారత్, బంగ్లాదేశ్ మధ్య పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సిరీస్‌పై కొన్ని సందేహాలు నెలకొన్నాయి. "ఇరు బోర్డుల మధ్య చర్చల తర్వాత, అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్, జట్ల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం. పర్యటనకు సంబంధించి సవరించిన తేదీలు, మ్యాచ్‌ల వివరాలు త్వరలో ప్రకటిస్తాం" అని బీసీసీఐ తన ప్రకటనలో తెలిపింది.ప్రస్తుతం భారత్, బంగ్లాదేశ్ మధ్య వాణిజ్య సంబంధిత ఉద్రిక్తతలు నెలకొన్నాయి. మే 17న భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ నుండి దిగుమతి చేసుకునే రెడీమేడ్ గార్మెంట్స్, ప్రాసెస్డ్ ఫుడ్ ఐటమ్స్‌తో సహా పలు వస్తువులపై ప్రధాన దిగుమతి మార్గ ఆంక్షలను ప్రకటించింది. ఈశాన్య ప్రాంతంలోని ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ల ద్వారా రెడీమేడ్ గార్మెంట్స్ ఉత్పత్తులను భారతదేశంలోకి అనుమతించరు. బంగ్లాదేశ్ ఏప్రిల్‌లో విధించిన ఇలాంటి ఆంక్షలకు ప్రతిస్పందనగా ఈ చర్యను చూస్తున్నారు.

**రోహిత్-విరాట్ జోడీ కోసం ఎదురుచూపులు!** ఐకానిక్ జోడీ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తిరిగి మైదానంలోకి అడుగుపెట్టడాన్ని చూడాలని అభిమానులు ఎంతో ఆతృతగా ఉన్నారు. అయితే, వారు టీ20 అంతర్జాతీయ, టెస్ట్ క్రికెట్‌ల నుండి రిటైర్ అయిన తర్వాత కేవలం వన్డే ఫార్మాట్‌పై దృష్టి సారించారు. 2027 ప్రపంచ కప్ వారి టార్గెట్. వాస్తవానికి, ఆగస్టు 2025లో జరగాల్సిన ఈ వైట్-బాల్ సిరీసుతో వారి రీఎంట్రీ ఇస్తారని భావించారు. కానీ, సిరీస్ ఇప్పుడు సెప్టెంబర్ 2026కి వాయిదా పడటంతో 'రో-కో' మ్యాజిక్‌ను మళ్లీ చూడటానికి అభిమానులు మరింత ఓపిక పట్టాల్సి ఉంటుంది.

ప్రస్తుతం టీమిండియా ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో తలపడుతోంది. ఇది ఆగస్టు 4 వరకు కొనసాగుతుంది. దీని తర్వాత బంగ్లాదేశ్‌కు పరిమిత ఓవర్ల పర్యటన షెడ్యూల్ చేయబడింది.అసలు షెడ్యూల్ ప్రకారం, భారత్-బంగ్లాదేశ్ సిరీస్ ఆగస్టు 17న మూడు వన్డేలతో మొదలై, ఆ తర్వాత మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌తో కొనసాగాల్సి ఉంది. అయితే, ఈ పర్యటన ఇప్పుడు సెప్టెంబర్ 2026కి వాయిదా పడటంతో ఆ మ్యాచ్‌ల షెడ్యూల్ కూడా రీషెడ్యూల్ చేస్తారు. భారత్, బంగ్లాదేశ్ చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో తలపడ్డాయి. అక్కడ భారత్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇరు జట్లు చివరిసారిగా 2024లో భారతదేశంలో ద్విపక్ష సిరీస్ ఆడాయి. ఇందులో రెండు టెస్టులు, మూడు టీ20 మ్యాచ్‌లు ఉన్నాయి. భారత్ రెండు సిరీస్‌లను వరుసగా 2-0, 3-0 తేడాతో గెలుచుకుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..